మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 8-09-2025 | సంపుటి : 14 | సంచిక :93 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 8-09-2025 | Volume :14 | Issue:93 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ కీలక సమావేశం..



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 07 (హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసుల జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏం చేయాలనే అంశంపై సీఎం చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో భాగంగా బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ.. పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.కొన్ని గంటలుగా.. వాడీవేడిగా సాగిన ఈ సమావేశం ముగిసినట్లు సమాచారం.ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యేలు విడివిడిగా భేటీ అయ్యినట్లు తెలుస్తోంది. అయితే.. స్పీకర్ నోటీసులకు ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వగా.. మిగతా వారు కూడా వివరణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గొడవలు, నేతల మధ్య విభేదాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గ నేతల మధ్య విభేదాల పరిష్కారం భాధ్యతను పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అప్పగిస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్

# మద్దతు ఎవరికీ ?





**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 7: (హైదరాబాద్)** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎవరికి మద్దతు ఇస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని పార్టీలు ఈ అంశంపై ఒక నిర్ణయానికి రావడం, తమ మద్దతు ప్రకటించడం జరిగాయి. అయితే, బీఆర్ఎస్ పార్టీ మాత్రం తన స్టాండ్ ఏంటన్నది చెప్పడం లేదు. ఇప్పుడిది తెలంగాణలో చర్చనీయాంశమైంది. ఉప రాష్ట్రపతి అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కొన్ని షరతులు పెట్టారు. ఇది రాష్ట్ర రైతుల సమస్యలతో ముడిపడి ఉందన్న కేటీఆర్.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రధాన విపక్ష పార్టీగా ఉన్నప్పటికీ ఎన్‌డీఏ, ఇండియా కూటమి రెండింటికీ అదే దూరం పాటిస్తోందని చెప్పుకొచ్చారు. ఆగస్టు 20న కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రైతులకు 2 లక్ష టన్నుల యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చే కూటమికి మాత్రమే తమ మద్దతు ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే.తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం 'కృత్రిమంగా' సృష్టించిన సమస్యని కేటీఆర్ ఆరోపించారు. సెప్టెంబర్ 9కు ముందు యూరియా రాష్ట్రానికి రావాలి.. మోదీ ప్రభుత్వం ఇస్తే ఎన్‌డీఏ అభ్యర్థికి, రాహుల్ గాంధీ ఇస్తే ఇండియా అభ్యర్థికి తాము మద్దతిస్తామని కూడా కేటీఆర్ చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీలో చర్చలు జరుగుతున్నాయని, ఈ విషయమై ఇంకా ఎవరూ మాతో సంప్రదించలేదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రైతుల హితమే తమకు ప్రధానమని అదే సమయంలో కేటీఆర్ చెప్పుకొచ్చారు.

కాగా, ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి తెలుగు వాసి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలుగు గౌరవం' పేరుతో బీఆర్ఎస్ మద్దతివ్వాలని కోరారు. కానీ, కేటీఆర్ దీన్ని తిరస్కరించి, 'రేవంత్ రెడ్డి మూడో తరగతి సీఎం, కాంగ్రెస్ మూడో తరగతి పార్టీ అని విమర్శించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమని.. అసలు కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించారు.ఇక, బీఆర్ఎస్ ను ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో మద్దతు కోరుతారా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ సూటిగా సమాధానమిచ్చారు. తనను అధిష్టానం ఆదేశిస్తే, తప్పక బీఆర్ఎస్ పార్టీని కోరతానని తేల్చి చెప్పారు. కాగా, బీఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు బీఆర్ఎస్ పార్టీ ఎవరికైనా మద్దతు ఇస్తుందా.. లేక ఎవరికీ ఇవ్వకుండా మిన్నకుంటుందా అనేది తేలాలి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరుగనున్నాయి.

## కవిత లిక్కర్ రాణిగా చెడ్డపేరు తెచ్చారు..



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 07 (కామారెడ్డి):** జిల్లా కేంద్రంలో ఐదుగురు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాలను సందర్శించారు. బీసీ డిక్లరేషన్ సభకు ఇందిరా గాంధీ స్టేడియం స్థలం సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా డిగ్రీ కళాశాల మైదానం పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సభా స్థలాన్ని ఫైనల్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారు..

ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాలకు కామారెడ్డిలో చాలా నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద పరిశీలనకు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ గురించి మాట్లాడినట్లు గుర్తు చేశారు. బీసీ డిక్లరేషన్ సభకు తానే బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తయిన రోజైన ఈనెల 15న సభ పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డిలోనే భారీ సభకు ప్లాన్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్ని వర్గాల నాయకులు బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.బండి సంజయ్‌కు సవాల్.. బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టం కాకుండా.. బీజేపీ నాయకులు ఆపుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ నాయకులు దేవుడి పేరిట ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళని విమర్శించారు. తాము పూజలు చేస్తాం, గుళ్లకు వెళ్తాం.. కానీ దేవుళ్ల పేరిట ఓట్లు అడగమని ఎద్దేవా చేశారు. బీసీల రిజర్వేషన్ వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బండి సంజయ్ నడవడి, నిర్ణయం బీసీ బిడ్డలాగా లేదని మండిపడ్డారు. తనని సెక్యూరిటీ కోసం తిరుగుతున్నానని అంటున్న బండి సంజయ్‌కు ఇద్దరం సెక్యూరిటీ వదిలేసి జనంలో తిరుగుదాం రా.. అంటూ సవాల్ విసిరారు. బీసీ బిడ్డగా రిజర్వేషన్లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు.కవిత లిక్కర్ రాణి..

2 లో

## పార్లమెంట్‌లో గొంతు నొక్కుతున్నారు

**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 07 (ఢిల్లీ):** ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్నికల కమిషన్(ఈసీ) షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 9వ తేదిన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మీడియాతో మాట్లాడారు.. సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు పాత పార్లమెంట్‌లోని సెంట్రల్ హాల్లో ఇండియా కూటమి పార్టీల ఎంపీలకు మాక్ పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పొరపాటు జరగకుండా ఉండేందుకు మాక్ పోలింగ్‌ను నిర్వహించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గత ఎన్నికల్లో దాదాపు 15 మంది ఎంపీలు సరిగ్గా ఓటింగ్ చెయ్యలేదని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ఎంపీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ బ్రిటిష్ పాలనను తలపించింది...

స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ పాలనలో వారు ఇష్టానుసారంగా వ్యవహరించారని మల్లు రవి గుర్తుచేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల నిర్వహణ కూడా బ్రిటిష్ వారి పాలనను తలపించిందని ఆరోపించారు. ప్రధాని మోదీ, అమిత్ షా ఇష్టానుసారంగా వర్షాకాల సమావేశాలు జరిగాయని విమర్శించారు. కేంద్రం తాము చెప్పిందే వినాలనే విధంగా ప్రవర్తించిందని మండిపడ్డారు. ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు.. పార్లమెంటు సమావేశాలను వాయిదా వేసి విపక్ష పార్టీల.. ఎంపీలు గొంతు నొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించే హక్కు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విపక్షాలు లేవనెత్తిన ఏ అంశంపై కూడా చర్చ జరగలేదని.. పేర్కొన్నారు.ఒత్తిడి మేరకే రాజీనామా..

ఎన్డీఏ ప్రభుత్వం ఒత్తిడి మేరకే జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారని అంటున్నారని మల్లు రవి ఆరోపించారు. ఆయనకు ఎన్డీఏ ప్రభుత్వంలో సరైన గౌరవం దక్కలేదని పేర్కొన్నారు. రాజీనామా చేయడానికి గల కారణాలను కూడా వెల్లడించలేదని తెలిపారు. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి పొన్నుస్వామి రాధాకృష్ణన్ గతంలో ఆర్ఎస్ఎస్‌తో కలసి పనిచేసిన విషయాన్ని తమ

2 లో



## ట్రంప్ సుంకాలపై కేజ్రీవాల్

**నమస్తే హైదరాబాద్,(న్యూఢిల్లీ):** భారత్ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు భారత్ గట్టి జవాబివ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ట్రంప్ 50 శాతం సుంకాలకు ప్రతిగా అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకాలు విధించడం ద్వారా ప్రధాని తన ధైర్యం చాటుకోవాలని అన్నారు. ప్రధాని మంత్రి కాస్త ధైర్యం చూపించాలని మేము కోరుతున్నాం. యావద్దేశం మీకు బాసటగా నిలుస్తుంది. ఇండియా ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. మీరు అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. దేశం ఇందుకు సిద్ధంగా ఉంది. మీరు సుంకం విధిస్తే చాలు. అప్పుడు ట్రంప్ దిగివస్తారో

2 లో

## ఏ నిర్ణయం తీసుకున్నా.. నేను సిద్ధం



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 07 (న్యూఢిల్లీ) :** ఉప రాష్ట్రపతి ఎన్నికకు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఆదివారం నాడు ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో దేశ హితం కోసం ఓటు వేయాలని ఎంపీలకు ఆయన పిలుపునిచ్చారు. ఎంపీలు ఏ నిర్ణయం తీసుకున్నా.. దానిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

ఈ ఎన్నికను కేవలం ఉప రాష్ట్రపతి ఎన్నికగా చూడొద్దని ఓటు హక్కు వినియోగించుకునే ఎంపీలకు ఆయన సూచించారు. ఇది దేశం కోసం జరిగే ఎన్నికగా భావించాలని వారికి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి వివరించారు. భారత్ ఆత్మ కోసం జరిగే ఎన్నికలుగా వీటిని భావించాలని.. అందరం కలిసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దామంటూ ఎంపీలకు ఆయన కీలక సూచన చేశారు.

2 లో

# కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు..

తాము ప్రకటించిన బీసీ బిల్లుకు(చట్టంగా చేయాలనుకుంటున్న) చట్టబద్ధత చేయించండని బీజేపీ కేంద్ర మంత్రులను మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకుల బాగోతం బయటపెట్టడానికే కామారెడ్డిలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంపై శంఖారావం పూరించడానికి.. 15న సమరానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆరా తీసే స్థాయిలో సభ జరగాలని సూచించారు. మరోవైపు జిల్లా కోడలు మాజీ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని ఎద్దేవా చేశారు.

పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సాక్షాత్తూ కవిత ఈ దోపిడీని బయట పెట్టారని గుర్తు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతో కవిత పార్టీ నుంచి బయట పడ్డారని విమర్శించారు. కవిత తాము చేసిన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. ఈ విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే సన్మానం చేసే వాళ్లమని పేర్కొన్నారు. కవిత విషయం కూడా కేసీఆర్ ఆడిస్తున్న నాటకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం అంతా దొంగలే.. అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ పిలిస్తే కవిత వెళ్లదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని రెండేళ్ల కిందట చెప్పానని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేసుకున్నారు.

# గత పార్లమెంట్ సమావేశాలు బ్రిటీష్ పాలనను తలపించాయి..

ఎంపీలకు రాసిన లేఖలో పేర్కొన్నారని చెప్పారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని రాధాకృష్ణన్ పేర్కొన్నారని, ఎలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో దేశం ఉందన్నది ఆయన వివరించాలని కోరారు.

# ఏ నిర్ణయం తీసుకున్నా.. నేను సిద్ధం

అనారోగ్య కారణాల వల్లే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు దన్‌ఖడ్ వివరణ ఇచ్చారు. దన్‌ఖడ్ వివరణపై ప్రతిపక్షలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. మరేదో కారణంగానే ఆయన తన పదవికి రాజీనామా చేశారంటూ ఇండియా కూటమిలోని ప్రధాన భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఆరోపించారు.

ఇక ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశారు. అలాగే ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ప్రతిపక్ష పార్టీలు బరిలో నిలిపాయి. ఎన్నికల వేళ.. ఇప్పటికే పలు రాష్ట్రాల్లోని వివిధ పార్టీల ఎంపీలను కలిసి.. తనకు ఓటు వేయాలని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి కోరిన సంగతి తెలిసిందే.సెప్టెంబర్ 9వ తేదీ ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. అదే రోజు సాయంత్రం ఈ ఎన్నికల ఫలితాన్ని ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల్లో ఎలక్టోరల్ కాలేజీలోని 786 ఎంపీలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే గతంలో జరిగిన ఎన్నికల్లో ఉప రాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి జగదీప్ దన్‌ఖడ్ ఎన్నికయ్యారు. కానీ ఆ పదవికి ఆయన అకస్మాత్తుగా రాజీనామా చేశారు.

# ట్రంప్ సుంకాలపై కేజ్రీవాల్



లేదో చూడండి’ అని కేజ్రీవాల్ ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.అమెరికా కాటన్ దిగుమతులపై 2025 డిసెంబర్ 31 వరకూ 11 శాతం ఎక్సైజ్ డ్యూటీని మినహాయిస్తూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టారు. ఈ చర్యతో స్థానిక రైతులు ప్రతికూల పరిణామాలు ఎదుర్కొంటారని, అమెరికా రైతులు సంపన్నులు అవుతారని అన్నారు. అమెరికా కాటన్ ఇక్కడకు వస్తే ఇక్కడి రైతులకు మార్కెట్‌లో రూ.900 కంటే తక్కువ వస్తుందని, అమెరికాలో రైతుల సంపన్నులు అవుతారని, గుజరాత్ రైతులు పేదలుగా మారుతారని అన్నారు. అక్టోబర్-నవంబర్ పంట సీజన్‌లో సరైన రేటుకు రైతులు మార్కెట్లో తమ ఉత్పత్తులను అమ్ముకోలేరని అన్నారు. రుణభారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలుంటాయని హెచ్చరించారు.కాటన్‌పై 100 శాతం టారిఫ్ విధించాలని, అప్పుడు ట్రంప్ దిగివస్తారని అన్నారు. ట్రంప్‌ను పిరికివాడని కూడా కేజ్రీవాల్ అభివర్ణించారు. అమెరికా కాటన్ దిగుమతులపై తిరిగి 11 శాతం డ్యూటీ విధించాలని డిమాండ్ చేసారు. దీనికి తోడు మన రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, రైతులకు ఆర్థిక సాయం అందించాలని అన్నారు. అమెరికా సుంకాల ప్రభావం వ్యవసాయ రంగంపైనే కాకుండా ఇండియాలోని డైమండ్ వర్కర్లపైన కూడా ఉంటుందన్నారు.

# నేడు కర్నూలుకు వైఎస్ షర్మిల



కర్నూలు అర్బన్ , సెప్టెంబరు 7ఉల్లి, టమోటా రైతులకు మద్దతు తెలిపేందుకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సోమవారం కర్నూలుకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రెసిడెంట్ షేక్ జిలానీబాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద పార్టీ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలుకుతారని పేర్కొన్నారు. అక్కడి నుంచి కొత్త బస్టాండ్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు చేరుకుని రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటారని వివరించారు. అనంతరం ఉల్లి రైతులను పరామర్శించి పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించే వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని రైతులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రెడ్డి సంఘం అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన చందుపట్ల వెంకటరెడ్డి

**ఘట్కేసర్ సెప్టెంబర్ 7 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్ హాల్ అంక్సాపూర్ రోడ్ ఎన్ ఎఫ్ సి నగర్ రోడ్లో ఏర్పాటు చేసిన ఘట్కేసర్ రెడ్డి సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకల్లో నూతన రెడ్డి సంఘం అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చందుపట్ల వెంకటరెడ్డి. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులుగా పలువుల శ్రీకాంత్ రెడ్డి, సుడి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కంభం లక్ష్మారెడ్డి, కోశాధికారి పాటీ మహిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, గడిల రామచందర్ రెడ్డి, బొక్క మల్లారెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, సద్గురు శ్రీకాంత్ రెడ్డి.

మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘంలో చాలామంది బీదలు ఉన్నారు వారికి కావలసిన సహాయ సహకారాలు మన సంఘం ద్వారా అందజేయాలని, ఎవరైనా చనిపోయిన విద్యాపరంగా వెనకబడిన ఉన్న వారికి ప్రోత్సాహం ఇచ్చి చైతన్య పరచాలని అని అన్నారు. రెడ్డి సంఘం భవనం స్థలాన్ని ఇప్పించడం జరిగింది కానీ ఇప్పుడు అది పెండింగ్లో ఉందని త్వరలో దాన్ని పూర్తి చేస్తానని అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కట్ట జనార్దన్ రెడ్డి, ఫిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్రెడ్డి, మారం లక్ష్మారెడ్డి, కొమ్మిడి రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రెడ్డి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 9న వరంగల్ లో జరిగే లంబాడిల శాంతి ర్యాలీని జయప్రదం చేయండి..

## లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 7(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలో లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ధరావత్ రామ్ సింగ్ నాయక్. ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గిరిజన నాయకులు పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు ఇంకా కొంతమంది ఆదివాసి నాయకులు లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ చెయ్యడం జరిగింది లంబాడీలు భారత రాజ్యాంగం ఎస్టిల రిజర్వేషన్ ను ఆర్టికల్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో చేర్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

తెలివిలేని తెల్లం వెంకట్రావు, సోయి లేని సోయం బాబురావు గారి ఆరోపణలు నిజం కాదని,లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లంబాడి,కోయ జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు అని వారు అన్నారు ఈనెల 9న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో లంబాడీల శాంతి ర్యాలీ 10 వేల మంది లంబాడీలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం నుండి లంబాడీలు స్వచ్ఛతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎల్ జె ఏ సి రాష్ట్ర నాయకులు బానోతు మహేందర్ నాయక్,భూక్య శ్రీను నాయక్ మరియు లంబాడిల జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లా ఉద్యోగుస్తుల కో కన్వీనర్ ధరావత్ కిషన్ నాయక్, ఎల్ జె ఏ సి పాలకుర్తి నియోజవర్గ కన్వీనర్ ధరావత్ జై సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు వీరేష్ నాయక్,లాకావత్ నాగరాజు నాయక్ బానోతు రాజన్న నాయక్, ధరావత్ గణేష్ నాయక్,ధరవాత్ మహేష్ నాయక్, మాలోత్ కాల్ రామ్ నాయక్,బానోత్ నవీన్ నాయక్, లకావత్ లాలు నాయక్, బానోత్ జహీందర్ నాయక్, జాటోత్ ఆనంద్ నాయక్, బానోత్ రవి, భూక్యా మంగ్త నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# సంపర్క్ అభియాన్ యోజన ఇంటింటికి బిజెపి

## ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరించిన బిజెపి నాయకులు

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని దేవరుప్పుల మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో సంపర్క్ అభియాన్ యోజన ఇంటింటికి బిజెపి కార్యక్రమాలు భాగంగా మాదాపురం, పడమటి తండా,కోలుకొండ గ్రామంలోని ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసమే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వాటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత జనతా పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపర్క యువజన మండల కన్వీనర్ వాసు నాయక్, స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి రంగు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, ఎన్నికల ఇన్చార్జి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు పెద్ద గౌని రాజు, తిరుపతి నాయక్, అన్వేష్ నాయక్, రాజు, రంజిత్,సత్తిరెడ్డి, చిన్నయ్య, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఇల్లగోని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో గణనాధులకు ఘనంగా వీడ్కోలు





**ఉప్పల్ ,సెప్టెంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నల్ల చెరువు దగ్గర ఏర్పాటు చేసిన స్వాగత వేదిక కు సందర్శించిన భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రముఖులు సెంట్రల్ కమిటీ సభ్యులు రాఘవ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి రావినూతల శశిధర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు డా శిల్పా రెడ్డి, చిలకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ లు పాల్గొని గణనాధులకు ఘనంగా వేడుకలు పలికారు. ఈ కార్యక్రమం లో,గౌరిగే కృష్ణ , మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, అరటికాయల భాస్కర్, శ్రీనివాస శర్మ, రావుల బాలకృష్ణ గౌడ్, మారనేని ఫణిందర్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, కొల్లు బాలరాజ్, సింగారం కార్తీక్,బోరంపేట మురళి, వర్కల రాజేందర్ గౌడ్, ఈదులకంటి నవీన్ చిలుగురి శ్రీకాంత్,తీగ వీటల్, దువ్వల రమేశ్, నామ శ్రవణ్, ఆకుల ఋషికేష్,శ్రీరామ్, అరటికాయల వంశి, విజయ్,ఎర్ర వంశీ, నర్సింగ్,అఖిలేష్ శ్రీకాంత్, రాకేష్, రామ్ బాకీ,తదితరులు పాల్గొన్నారు.

# మంచిరేవులలో 6 వేల ఏళ్ల నాటి ఆనవాళ్లు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 7 హైదరాబాద్‌లోని మంచిరేవులలో ప్రాచీన రాతియుగం నాటి ఆదిమానవుని ఆనవాళ్లు బయటపడ్డాయి. పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో జరిపిన అన్వేషణలో ఈ ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ ఆనవాళ్లు సుమారు 6 వేల ఏళ్ల క్రితం నాటివని శివనాగిరెడ్డి తెలిపారు. మూసీ నది సమీపంలో ఉన్న వీరభద్రాలయ ప్రాంగణంలోని రాతి పరుపుపై రాతి గొడ్డళ్లకు పదునుపెట్టడానికి ఉపయోగించిన దాదాపు 15 గాడులను (గ్రూవ్స్) పురావస్తు బృందం కనుగొంది. ఈ గాడులు కొత్త రాతి యుగం నాటివని గుర్తించారు. వీటి పొడవు 15 సెంటీమీటర్లు, వెడల్పు 3 సెంటీమీటర్లు, లోతు 2 సెంటీమీటర్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఆనవాళ్లు ఆదిమానవుల జీవన విధానాన్ని సూచిస్తున్నాయని శివనాగిరెడ్డి తెలిపారు.

# గుండెపోటుతో ట్రాఫిక్ కానిస్టేబుల్ డేవిడ్ హఠాన్మరణం



**ఘట్ కేసర్ సెప్టెంబర్ 7 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కె. డేవిడ్ (వయస్సు 31, పిసి 7931) 2018 బ్యాచ్ (06.09.2025) అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్‌తో మరణించారు. ఇటీవలే నేరేడ్మెట్ %ూా% నుండి ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీస్‌కు బదిలీపై వచ్చారు.

దీనికి సంబంధించిన అంత్యక్రియలు మల్కాజిగిరిలో నిర్వహించబడతాయి. ఆయన స్వగ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని రేపల్లె దగ్గరలోని నగరం గ్రామం. భార్యతో పాటు మూడు నెలల పాప ఉంది. తల్లితండ్రులతో కలిసి కుటుంబంతో మల్కాజిగిరిలో నివసిస్తున్నారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరఫున ?30,000 మరియు రాచకొండ కో–ఆపరేటివ్ సొసైటీ (ఆర్ పి సి సి ఎస్) తరఫున ?60,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అలాగే, ప్రభుత్వం అందించే ఇతర బెనిఫిట్స్, పోలీస్ డిపార్ట్మెంట్ అందించే సహాయాలను ఆయన కుటుంబానికి త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

రాచకొండ కమిషనర్ మరియు ట్రాఫిక్ అధికారులు డేవిడ్ సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసి, ధైర్యంగా ఉండాలని తెలియజేస్తున్నారు.

# రైతన్న కోసం రాజన్న పాదయాత్ర

## మల్లక్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి, కడియం శ్రీహరికి పిండాలు పెట్టిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**నమస్తే హైదరాబాద్,సెప్టెంబర్ 9 (ధర్మసాగర్):** రైతన్న కోసం రాజన్న పాదయాత్రలో భాగంగా ధర్మసాగర్ మండలం మల్లక్పల్లి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అభివృద్ధి పేరు చెప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరి తూతూ మంత్రంగా శంకుస్థాపనలు చేసి వెళ్లిపోవడం జరిగింది. దాదాపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పనులను జరిపించకపోవడంతో అదే స్థలంలో రైతన్నల పక్షాన కాంగ్రెస్ పార్టీకి, కడియం శ్రీహరికి "పిండాలు" పెట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ తాటికొండ రాజయ్య ఈ సందర్భంగా డా.రాజయ్య మాట్లాడుతూ వచ్చే యాసంగి వరకు ఈ ఎత్తిపోతల ద్వారా వంగాలపెల్లి, ధర్మపురం, మల్లక్ పల్లి మరియు వెంకటాపూర్ గ్రామాలకు సాగునీరు అందించాలని కాంగ్రెస్ పార్టీనికడియం శ్రీహరిని డిమాండ్ చేశారు.

# సుంకాల వివాదాల నడుమ తొలిసారిగా ట్రంప్ కామెంట్స్‌పై స్పందించిన ప్రధాని మోదీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై సుంకాలు విధించిన తర్వాత, ఆయన స్వరం మారినట్లు కనిపిస్తోంది. ఆయన ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తన స్నేహితుడు అని పిలుస్తూ, భారత్–అమెరికా సంబంధాలను ప్రశంసిస్తున్నారు. ట్రంప్ సానుకూల ప్రకటనలను ప్రధాని మోదీ స్వాగతించారు. ఇద్దరి మధ్య సంబంధాలపై ట్రంప్ సానుకూల అంచనాలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

భారత్‌పై సుంకాలు విధించిన కొన్ని రోజుల్లోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారినట్లు కనిపిస్తోంది. భారతదేశంపై సుంకాలు విధించిన తర్వాత, ఆయన ప్రధాని మోదీని తన మంచి స్నేహితుడు అని పిలుస్తున్నారు. మరోవైపు, ఆయనను ప్రశంసించే ఏ అవకాశాన్ని కూడా ఆయన వదులుకోవడం లేదు. ఇంతలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు ట్రంప్ ప్రశంసలకు ప్రతిస్పందించారు. భారత్–అమెరికా సంబంధాలపై ట్రంప్ చేసిన సానుకూల ప్రకటనలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్ భావాలను తాను ఎంతో గౌరవిస్తానని, ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.

"అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావాలను, మా సంబంధాలపై ఆయన సానుకూల అంచనాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని, పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ఆయన అన్నారు. భారతదేశం–అమెరికా చాలా సానుకూల, దార్శనికత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర, ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదకగా పేర్కొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుక నగర్ శాఖ ఆధ్వర్యంలో గణనాధులకు ఘనంగా వీడ్కోలు

- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**ఉప్పల్, సెప్టెంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ చిలుకానగర్ శాఖ కన్వీనర్ సంగీ స్వామి యాదవ్, కోకన్వీనర్లు తెలంగాణ సంపత్, దాసరి యాదగిరి, ముత్యాల కృష్ణారెడ్డి, మోత్కుపల్లి రాజేష్ గార్ల ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో గణేష్ నిమజ్జన స్వాగత వేదికను ఏర్పాటు చేసి, 11 రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనానికి బయలుదేరుతున్న అనేక గణనాథులకు స్వాగత వేదిక వద్ద పుష్పాలతో స్వాగతం తెలియజేస్తూ వీడ్కోలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా స్వాగత వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో భరతనాట్యం, కూచిపూడి, కాకతీయుల కాలం నాటి పేరు నృత్యం, జానపద సంగీతం, జానపద నృత్యాలతో భక్తి పాటలతో కని విని ఎరుగని రీతిలో అత్యంత వైభవోపేతంగా అశేష భక్త జన సంద్రం మధ్యన స్వాగత వేదిక వద్ద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని తిలకించిన భక్తులు తమ అర్షద్వానాలతో కళాకారులను ఉ రూతలూగించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి , భాగ్యనగర్ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్లా ప్రభాకర్ , బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని, బాలచందర్ , మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ కో–ఆర్డినేటర్ రామరాజు యాదవ్ , తిరుపతి సత్యనారాయణ , ఆలే నరేందర్ , స్థానిక చిల్కానగర్ వివిధ పార్టీ నాయకులు, పుర ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ సంగీ స్వామి యాదవ్ మరియు కోకన్వీనర్లు ఈ స్వాగత వేదిక కార్యక్రమాల నిర్వహణకు సహకరించి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# పశ్చాత్తాప పడుతున్న డొనాల్డ్ ట్రంప్.. నరేంద్ర మోదీని గొప్ప ప్రధానిగా అభివర్ణించిన ట్రంప్

భారత్‌పై సుంకాలు విధించినందుకు డొనాల్డ్ ట్రంప్ మనోవేదనకు గురవుతున్నారు. భారత్‌తో పాటు చైనాకు అమెరికా దూరమయ్యాయని, చైనాకు దగ్గరయ్యాయని మధనపడుతున్నారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన %ాజూ% సదస్సులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్.

సుంకాలతో దెబ్బతీసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ దూరమయినందుకు బాధపడుతున్నారు. భారత్‌తో పాటు రష్యా తమకు దూరమైనట్టు అని భావిస్తున్నట్టు తెలిపారు. చైనాకు ఈ రెండు దేశాలు దగ్గరయ్యాయని అన్నారు. ఇటీవల చైనాలో జరిగిన %ాజూ% సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్. మూడు దేశాల మధ్య మైత్రీ చాలా కాలం కొనసాగుతుందని భావిస్తున్నట్టు పేర్కొన్నారు ట్రంప్. టియాన్‌జిన్ వేదికగా జరిగిన %ాజూ% సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్ సుంకాలకు విరుగుడుపై లోతుగా చర్చించారు. దీనిపై స్పందించారు ట్రంప్.

"భారత్, రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తుందని చాలా నిరాశ చెందాను. నేను వారికి ఆ విషయాన్ని తెలియజేశాను. మేము భారతదేశంపై చాలా పెద్ద సుంకం విధించాము. 50 శాతం సుంకం, చాలా ఎక్కువ సుంకం." అంటూ ట్రంప ప్రశ్చాత్తాపపడుతున్నారు. భారత్‌పై సుంకాలు విధించినందుకు లోలోన ఆయన బాధపడుతున్నారు. తన తీరు తోనే బద్దశత్రువులైన భారత్, చైనాలో ఏకమైనట్టు ట్రంప్ ఆవేదన చెందుతున్నట్టు తెలుస్తోంది. భారత్, రష్యా, చైనా లాంటి శక్తివంతమైన దేశాలు ఏకం కావడం అమెరికాకు చాలా నష్టమనే భావన ఆ దేశం లోని పలువురు ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

తనపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత సంబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. "నేను నరేంద్ర మోదీతో చాలా బాగా కలిసిపోతాను. ఆయన చాలా గొప్పవాడు. ఆయన రెండు నెలల క్రితం ఇక్కడి వచ్చి వెళ్లారు" అని ట్రంప్ అన్నారు. భారతదేశం మరియు అమెరికా మధ్య "చాలా ప్రత్యేకమైన సంబంధం" ను అధ్యక్షుడు పునరుద్ఘాటించారు, అప్పుడప్పుడు విభేదాలు ఉన్నప్పటికీ తాను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "ఎల్లప్పుడూ స్నేహితులుగా" ఉంటామని స్పష్టం చేశారు.

భారతదేశంతో సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని విలేకరులు అడిగినప్పుడు, "నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. భారత ప్రధాని మోదీతో స్నేహంగా ఉంటాను. ఆయన గొప్ప ప్రధానమంత్రి. నేను ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటాను, కానీ ఈ ప్రత్యేక సమయంలో ఆయన ఏమి చేస్తున్నారో నాకు నచ్చడం లేదు.



కానీ భారతదేశం–అమెరికా మధ్య చాలా ప్రత్యేకమైన సంబంధం ఉంది. చింతించాల్సిన అవసరం లేదు. మనకు అప్పుడప్పుడు ఇలాంటి క్షణాలు ఉంటాయి." అంటూ పేర్కొన్నారు.

డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. "ఈ పోస్ట్‌పై ప్రస్తుతానికి ఎటువంటి వ్యాఖ్యలు చేయలేను" అని అన్నారు. ఇదిలావుంటే, గత నెలలో న్యూఢిల్లీపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల తర్వాత భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు సంవత్సరాలలో అత్యంత కనిష్ట స్థాయికి దిగజారాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై భారత్‌పై అమెరికా 25 శాతం బేస్ సుంకాలను, మరో 25 శాతం లెవీని విధించింది.

మరోవైపు అమెరికాలోని ప్రముఖ టెక్నాలజీ సంస్థల అధిపతులు, సీఈవోలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విందు ఇచ్చారు. వైట్‌హౌస్‌లో మెలానియా ట్రంప్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ ఈవెంట్ అనంతరం ఈ డిన్నర్ ఏర్పాటు చేశారు. దీనికి టిమ్‌కుక్, సుందర్ పిచాయ్, జుకర్‌బర్గ్, సత్యనాదెళ్ల వంటి పలువురు టెక్ దిగ్గజాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికాలో పెట్టుబడుల గురించి ట్రంప్ వారిని సూటిగా ప్రశ్నించారు. ఇన్నాళ్లూ మీరు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టింది చాలు. ఇక స్వదేశానికి తిరిగిరండి..ఎంత పెట్టుబడి పెడతారు? అంటూ యాపిల్ సీఈవో టిమ్ కుక్‌ను ట్రంప్ అడిగారు.

# గీత దాటితే వేటు తప్పదు

సోషల్ మీడియాలో విచ్చలవిడిగా జరుగుతున్న దుష్ప్రచారంపై ఉక్కుపాదం మోపేందుకు సన్నద్ధమవుతోంది ఏపీ ప్రభుత్వం. ఇందుకోసం కఠిన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఆ మేరకు ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మంత్రి మండలి సమావేశంలో కూడా ఈ అంశంపై ప్రధానంగా చర్చించింది. ఫేక్ పోస్ట్‌లు, అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. తప్పుడు ప్రచారంపై ప్రత్యర్థి పార్టీకి హెచ్చరికలు జారీ చేసిన ముఖ్యమంత్రి.. ఈ అంశంపై కేబినెట్ భేటీలో కూడా చర్చించారు. సోషల్ మీడియా పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు విచ్చలవిడిగా పోస్టులు పెడుతున్నారు. వీటిలో ఏది నిజమో, ఏది అబద్ధమో అర్థం కాని పరిస్థితి ఉంది. అందుకే సోషల్ మీడియాలో అసత్య పోస్టులు పెట్టే వాళ్లపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ఎంతో కాలంగా వినిపిస్తోంది. దీంతో సోషల్ మీడియా పోస్టులను ఇకపై పూర్తిగా రివ్యూ చేయాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఎవరైనా అసత్య ప్రచారం చేస్తున్నా, వ్యక్తిగత విమర్శలకు దిగినా, అలాంటి వాళ్లపై కఠిన చర్యలు తీసుకునే అధికారాన్ని పోలీసులకు కట్టబెడుతూ చట్టం తీసుకొచ్చే ఆలోచనలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఏపీలోని కొన్ని జిల్లాల్లో పోలీసులు సోషల్ మీడియా పోస్టులపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి పెట్టారు. ఏవైనా పోస్టులు పెడితే వాటికి ఆధారాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఆధారాలు సమర్పించకపోతే ఆయా పోస్టులను




బట్టి వాళ్లపై చర్యలు తీసుకుంటున్నారు. అయితే సోషల్ మీడియా అకౌంట్లను ఆధార్ లాంటి వాటితో అనుసంధానం చేయడం ద్వారా ఫేక్ అకౌంట్లకు చెక్ పెట్టవచ్చని ఏపీ ప్రభుత్వ ఆలోచిస్తున్నట్టు సమాచారం. మరోవైపు సోషల్‌మీడియా పోస్టులపై చర్యల కోసం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది చంద్రబాబు ప్రభుత్వం.



# హమాలీల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 7  బేవరేజెస్ హమాలీ కార్మికులు హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్డులోని ఫంక్షన్‌హాలులో నిర్వహిం చిన హమాలీ కార్మికుల నాలుగో రాష్ట్ర మహాసభలకు ఆ యన హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బేవరేజెస్ గోదాముల్లో 2 వేల మందికి పైగా కార్మికులు పనిచే స్తు న్నారని , ప్రభుత్వానికి వారి ద్వారా కోట్ల రూపాయల ఆ దాయం సమకూరుతుందని అయినా వారిని శ్రమదో పిడికి గురి చేస్తుందన్నారు. ప్రైవేటు వ్యక్తులకు చెల్లిస్తు న్న డబ్బులతో సొంత గోదాములు నిర్వహించుకునే వీ లున్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకపోవడం వి డ్డూ రంగా ఉందన్నారు. ఫలితంగా గోదాములు స్థానికత పేరుతో బయట వ్యక్తులకు పోటీ పెరిగి హమాలీల పనులకు భద్రత కరువైందన్నారు. కంపెనీల నుంచి వచ్చిన వాహనాల్లో మద్యాన్ని బయట వ్యక్తులు దొంగత నాలు చేస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం సరైంది కాదన్నారు. హమాలీలకు మౌ లిక సదుపాయలు కల్పించడంలో ప్రభుత్వం విఫల మైం దన్నారు. లక్షల రూపాయలు ప్రైవేటు వ్యక్తుల గోదా ములు లీజుకు తీసుకుని ప్రభుత్వం నిధులను దుర్వి ని యోగం చేస్తుందన్నారు. అనంతరం గౌరవధ్యక్షుడు రా ములు మాట్లాడుతూ ఐకమత్యంతో హక్కులను సాధిం చుకోవాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలకు కార్మి కులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీగా ఫంక్షన్‌హా లుకు చేరుకుని జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రంజిత్‌కుమార్, గోమాస పకాష్, దా సరి రాజేశ్వరి, దేవదాస్ పాల్గొన్నారు.

# ఇదిగోండి వెదర్ రిపోర్ట్.. ఏపీలో ఉరుములు, మెరుపులతో



ఒక ద్రోణి, ఉత్తర గుజరాత్, దానిని ఆనుకుని ఉన్న నైరుతి రాజస్థాన్ మీదుగల వాయుగుండం తో అనుబంధం ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి మధ్యప్రదేశ్ మీదుగా ఛత్తీస్‌గఢ్ వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 %డ% 7.6 కి.మీ మధ్య ఎత్తులో ఉ ంది. ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణం వైపుకు వంగి ఉంటుంది.  వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం , దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతములో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 %డ% 5.8 కి.మీ మధ్య ఎత్తులో కొనసాగుతోంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇప్పుడు తెలుసుకుందాం%ౌ%ఆదివారం : %–%  తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. మరి ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలలో భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉ రుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30 –40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉందిసోమవారం:–  తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30 – 40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

మంగళవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30–40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.ఆదివారం, సోమవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30 –40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

మంగళవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30 –40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.ఆదివారం, సోమవారం, మంగళవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30 –40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

# చంద్రగ్రహణం వేళ సూతక కాలం అంటే ఏంటి..?

2025 సంవత్సరంలో రెండవ చివరి చంద్రగ్రహణం సెప్టెంబర్ 7న జరగబోతోంది. అంటే ఇవాళే..! అవును ఇవాళే ఆకాశంలో అద్భుతం జరగనుంది. ఈ యేడాది సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఇవాళ (ఆదివారం 7న) రాత్రి 9:58 గంటలకు చంద్ర గ్రహణం ప్రారంభమై సెప్టెంబర్ 8వ తేదీ(సోమవారం) తెల్లవారుజామున 1:26 గంటలకు ముగియనుంది. దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగనున్న ఈ చంద్రగ్రహణం అత్యంత పొడవైనదిగా చెబుతున్నారు. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, ఆఫ్రికా, న్యూజిలాండ్, యూరప్ దేశాల్లోనూ ఈ చంద్ర గ్రహణం కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, చంద్రగ్రహణం వేళ సూతక కాలం 9 గంటల ముందు మధ్యాహ్నం 12.57 గంటలకు ప్రారంభమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కుంభ రాశి, పూర్వాభాద్రపద నక్షత్రంలో సంభవించే పూర్తి చంద్రగ్రహణం అవుతుందని పండితులు విశ్లేషిస్తున్నారు. గ్రహణ సమయం, సూతక కాలంలో చేయాల్సిన పనులు, పాటించాల్సిన నియామాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..ఈ చంద్రగ్రహణం పితృ పక్షాన్ని కూడా ప్రారంభిస్తోందని పండితులు చెబుతున్నారు. ఇది అరుదైన యాదృచ్ఛికం అంటున్నారు. చంద్రగ్రహణంలోని సూతక కాలం మధ్యాహ్నం 12:57 గంటలకు ప్రారంభమవుతుంది. కాబట్టి, అవసరమైన మతపరమైన పనులను ఉదయాన్నే పూర్తి చేయడం మంచిదని చెబుతున్నారు. సూతక కాలం ప్రారంభమయ్యే ముందు ఆలయంలో పూజ, జపం, ధ్యానం వంటి పనులు చేయడం సరైనది కాదని చెబుతున్నారు. పూర్ణిమ శ్రాద్ధం కూడా సెప్టెంబర్ 7న వస్తుంది. కాబట్టి పూర్వీకులకు తర్పణం, పిండదానం ఉదయాన్నే పూర్తి చేయాలని చెప్పారు.. తులసి ఆకులను కూడా ముందుగానే కోసి పెట్టుకుని, వాటిని ఆహారం, నీటిలో వేసుకోవాలని చెబుతున్నారు.చంద్రగ్రహణానికి సంబంధించిన సూతక కాలం ఈరోజు మధ్యాహ్నం 12:57 నుండి ప్రారంభమవుతుంది. అయితే, ఈ నియమం అందరికీ సమానంగా వర్తించదని చెబుతున్నారు. పిల్లలు,



వృద్ధులు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక మినహాయింపు ఉంటుంది. వారికి, సూతక ప్రభావం సెప్టెంబర్ 7 సాయంత్రం 6:35 గంటల నుండి పరిగణించబడుతుందని చెబుతారు. చంద్రగ్రహణం ముగిసిన వెంటనే, సూతక ప్రభావం కూడా అదే సమయంలో ముగుస్తుందని చెబుతున్నారు.

చంద్రగ్రహణం తర్వాత దానం ప్రాముఖ్యత:

చంద్రగ్రహణం ముగిసిన తర్వాత పేదలకు ఆహారం, బట్టలు లేదా ఉపయోగకరమైన వస్తువులను దానం చేయడం శుభప్రదంగా నిపుణులు చెబుతున్నారు. గ్రహణం ముగిసిన తర్వాత, మీరు మీ సామర్థ్యం మేరకు బియ్యం, పాలు, చక్కెర, నెయ్యి, బట్టలు లేదా వెండిని దానం చేయవచ్చునని చెబుతున్నారు.

# డ్వాక్రా మహిళలకు డ్రోన్లు




ఇచ్ఛాపురం, సెప్టెంబరు 7 మహిళల ఆర్థికాభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. సంక్షేమ పథకాలతోపాటు పౌరసేవల్లోనూ వారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఆర్థికాభివృద్ధిలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయితీపై డ్రోన్లు అందజేయనున్నాయి. ఇప్పటికే చాలా గ్రామాల్లో వ్యవసాయ సాగులో భాగంగా డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. రసాయనాలు పిచికారీ చేయడంలో డ్రోన్లు వినియోగిస్తున్నారు. అటువంటివి జిల్లాలో 29 డ్రోన్లను స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇవ్వాలని నిర్ణయించారు. డీఆర్‌డీఏ అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. ఒక్కో డ్రోన్ రూ.9.80 లక్షలుకాగా.. 80శాతం రాయితీపై అందిస్తారు. అంటే లబ్ధిదారులు రూ.1.96 లక్షలు చెల్లిస్తే చాలు. ఈ నగదు కూడా బ్యాంకు రుణంగా అందిస్తుంది. మహిళలే కీలకం..

వ్యవసాయంలో మహిళల పాత్ర కీలకం. వారు సహకారం అందిస్తేనే సాగు సాధ్యమయ్యేది. సాగులో భాగంగా రసాయనాలు, ఎరువుల పిచికారీ సమయంలో ఇబ్బందికర సమస్యలు, రుగ్మతలు ఎదురవుతున్నాయి. వీటిని పిచికారీ చేసేందుకు కూలీలు సైతం అధిక వేతనాలు అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా డ్రోన్ల ద్వారా పని కానిచ్చేయవచ్చు. ఎకరా పొలంలో పది నిమిషాల్లోనే పిచికారీ పూర్తిచేయొచ్చు. డ్రోన్ల మంజూరుకుగానూ ప్రస్తుతం స్వయం సహాయక సంఘ సభ్యుల ఎంపిక జరుగుతోంది. సాధారణంగా రైతు కుటుంబాల నుంచి స్వయం సహాయక సభ్యులు ఉ ంటారు. అటువంటి వారికి ఈ పథకం ఎంతో ప్రయోజనం. ఎంపికైన మహిళలకు 15 రోజులపాటు శిక్షణనిస్తారు. వారి కుటుంబసభ్యుడికి మెకానిక్‌గా, మరమ్మతులకుగాను డ్రోన్ అసిస్టెంట్‌గా 5 రోజుల పాటు శిక్షణనిస్తారు.ఇదీ పరిస్థితి..

జిల్లాలో ఖరీఫ్‌లో 3.64 లక్షల ఎకరాలు, రబీలో 2 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. మొత్తం 3.56 లక్షల మంది రైతులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో స్వయం సహాయక సంఘాలు 48,256 ఉండగా.. 5,27,161 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతానికి 29 డ్రోన్లు మంజూరు చేశారు. ఆసక్తి, ఆదరణ చూసి మిగతా యూనిట్లు మంజూరు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జగన్ సర్కారు అప్పట్లో డ్రోన్లు అందిస్తామని హడావుడి చేసింది. కానీ డ్రోన్లను అందించలేకపోయంది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వ్యవసాయ అవసరాలకుగాను డ్రోన్లను అందించేందుకు కసరత్తు చేస్తోంది. అది కూడా మహిళా సంఘాల సభ్యులకు అందిస్తుండడం విశేషం.

వినియోగించుకోవాలి

జిల్లాకు 29 డ్రోన్లు మంజూరయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై అందిస్తున్నాయి. ప్రస్తుతం ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఎంపికైన వారికి శిక్షణ కూడా ఇస్తాం. 80శాతం రాయితీపై అందిస్తున్న డ్రోన్లను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి.

# యూరియా సక్రమంగా పంపిణీ చేయాలి

రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా యూరియా పంపిణీ చేయాలని టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి మండల అధికారులను ఆదేశించారు. ధర్మలక్ష్మీపురం రైతు భరోసా కేంద్రాన్ని ఆదివారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. యూరియా ఎరువు నేరుగా రైతు భరోసా కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తుందని వ్యవసాయ సహాయకులు యూరియా పంపిణీ చేసినప్పుడు అర్హులైన రైతులకు అన్యాయం జరుగకుండా వన్–బీ లేదా పట్టాదారు పాసుపుస్తకం ఆధారంగా యూరియా పంపిణీ చేయాలన్నారు. యూరియా పంపిణీ ఆధార్‌కార్డు ఆధారంగా పంపిణీ జరిగితే అసలైన రైతులకు అన్యాయం జరిగి పక్కతోవ పట్టే అవకాశం ఉ ందన్నారు. వ్యవసాయ అధికారులు సూచనలు మేరకు యూరియా వాడేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు విజయలక్ష్మి, వ్యవసాయశాఖ ఏడీ ఎల్‌వీ మధు, వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.ఆందోళనవద్దు

యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందాల్సి అవసరంలేదని ఎంపీడీవో పి.శ్రీనివాసరావు తెలిపా రు. బొర్రంపేట, తురకపేట, యంబరాం తదితర గ్రామాల్లో ఆదివారం రైతులకు అవగాహన కలిగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరి యా అందించేందుకు చర్యలు తీసుకుం టామ న్నారు. పంచాయతీ కా ర్యదర్శి జి.తవిటినా యుడు, రెవెన్యూ కార్యదర్శి కె.జోగినాయుడు, అగ్రి కల్చర్ అసిస్టెంట్ బి.పద్మజ, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకంపై అవగాహన

హిరమండలం, సెప్టెంబరు  రా బోయే కాలంలో ఎరువులు ఏ విధంగా వాడాలి, అధికంగా ఎరువులు వాడితే జరిగే నష్టాలపై జడ్పీ సీఈవో శ్రీధరరాజా రైతులు అవగాహన కల్పించా రు. ఆదివారం సుబలయ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఎరువులు నిల్వలు, వాడే విధానంపై రైతులకు వివరించారు. సోమవారానికి 1500 టన్నులు అందుబాటులో ఉంటుందన్నారు. రెండు రోజుల్లో మరో 1500 టన్నులు వస్తాయని చెప్పారు. కార్య క్రమంలో ఎస్ఐ వెంకటేష్, ఎంపీడీవో కాళీప్రసాద రావు, ఏవో సంధ్య, సర్పంచ్ సుందరమ్మ తదితరులు ఉన్నారు.రైతులతో సమావేశం ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియా సరఫరా పై రైతులు ఆందోళన చెందవద్దని తహసీల్దార్ సీ తారామయ్య,



ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, వ్య వసాయాధికారి ధనుంజ అన్నారు. ఆదివారం మం డలం నగరంపల్లి, రిట్టపాడు, పల్లిసారధి గ్రామం లో రైతులతో సమావేశం నిర్వహించారు. శాస్త్రవేత్త లు అభిప్రాయం ప్రకారం వరి పంటకు యూరి యాను మూడువిడల్లో వేయాలన్నారు. ఎకరాకు మొదటి విడతగా 25 కిలోలు వేయాలన్నారు. ఇ ప్పటికే మొదటి విడత యూరియా రైతలకు అం దించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.పూర్తిస్థాయిలో అందిస్తాంపాతపట్నం, సెప్టెంబరు రైతు లందరికీ అవసరమైన యూరియా అందజేస్తామని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంచు కరుణాకర రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఏఎస్ కవిటి, ఆర్ఎల్ పురం, సీది రైతుసేవా కేంద్రాల పరిధిలో రైతులకు యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. మొదటి విడతగా 25 నుంచి 30రోజుల్లోగా, రెండ విడతగా 55 నుంచి 60రోజుల్లో, మూడో విడతగా 80నుంచి 90రోజుల్లో గా వినియోగించాన్నారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు లండ తాతబాబు, సీది స ర్పంచ్ చిన్నాల విశ్వనా?థం గ్రామరైతులు నరేష్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీతో హల్‌చల్.. గరిటే చేత పట్టి విద్యార్థులకు భోజనం వండిన జిల్లా కలెక్టర్..!

విద్య ద్వారానే సమాజాభివృద్ధి చెందుతుందని నమ్మాడు ఆ అధికారి. వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే చాక్ పీస్ పట్టి పాఠాలు బోధించి.. గరిటే చేత పట్టి విద్యార్థులకు భోజనం వడ్డించారు ఆ జిల్లా పాలనాధికారి. భావి భారత పౌరులకు అందాల్సిన పౌష్టికాహారాన్ని ఆ అధికారి ఏం చేశాడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!

ఈయన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి చెందుతుందని నమ్మిన ఆయన విద్యాశాఖపై దృష్టిని సారించారు. ఇందులో భాగంగా యాదాద్రి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే.. విద్యా వ్యవస్థను పటిష్టం చేసే పనిలో పడ్డారు. తరచూ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రతిభను తెలుసుకుంటున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నారు. చదువుల్లో విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మేలుకొలుపు అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేపట్టారు.

ముఖ్యంగా హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న ఆహారంపై ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రభుత్వ హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ ఆహార మెనూ పరిశీలిస్తున్నారు. నాణ్యమైన ఆహారం అందించని ఉపాధ్యాయులు, సిబ్బందిపై సస్పెన్షన్ల వేటు కూడా వేశారు. తాజాగా భువనగిరి పట్టణంలోని కేజీబీవీ స్కూల్, కాలేజీ హాస్టల్ ను కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించే కర్రీస్, భోజనాన్ని ఆయన పరిశీలించారు.

మెనూ ప్రకారం టమాట, గుడ్డు కర్రీ చేయాలి కదా, ఎందుకు చేయలేదని ఎస్‌వోని ప్రశ్నించారు. అడిగితే గుడ్లు టెండర్ తీసుకున్న వ్యక్తి సరఫరా చేయడం లేదని తెలిపారు. దీంతో సంబంధిత టెండర్‌దారుడికి ఫోన్ చేసిన కలెక్టర్.. ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీలో వసతి సౌకర్యాలు, నాణ్యమైన ఆహారంపై ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో విద్య బోధన, పౌష్టికాహారంపై ఆయన ఆరా తీశారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు ఆయన సూచించారు. తల్లితండ్రులు, గురువులకు, జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు.

# డిసెంబరుకు అమరావతిలో టవర్ల నిర్మాణాలు



తుళ్లూరు, సెప్టెంబరు 7 రాజధాని అమరావతిలోని అన్ని టవర్ల నిర్మాణాన్ని డిసెంబరు 31లోగా పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు. ఆదివారం నేలపాడులో పనుల పురోగతిపై సీఆర్‌డీఏ ఇంజినీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంతోపాటు మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అమరావతిలో గెజిటెడ్, గ్రూప్-డి అధికారుల కోసం మొత్తం 14 టవర్లలో 1440 ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. టైప్ -1 లో 384 ఇళ్లు, టైప్-2 లో 336 ఇళ్లు, గ్రూప్-డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయిందన్నారు. మొత్తం 4,400 ఇళ్లలో 3,750 ఇళ్లను వచ్చే మార్చి నాటికి అధికారులకు, ఉద్యోగులకు అప్పగిస్తామని చెప్పారు. ట్రంక్ రోడ్లు ఏడాదిలో, రైతుల లే అవుట్ రోడ్లు రెండున్నరేళ్లలో, ఐకానిక్ టవర్లను మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు. అమరావతి గురించి ఏసీ రూములో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అథారిటీ ఆమోదించిందన్నారు. భూసేకరణ కంటే, భూసమీకరణ వల్ల రైతులకు ఎక్కువ లాభం ఉంటుందని చెప్పారు.

# ఉల్లి.. అదే లొల్లి



ఆరుగాలం కష్టపడి పండించిన ఉల్లి.. రైతన్నలకు కన్నీరు పెట్టిస్తోంది. లక్షల రూపాయలు అప్పులు చేసి సాగుచేస్తే చేతికొచ్చిన పంట.. కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వ్యయప్రయాసాలకోర్చి దిగుబడిని మార్కెట్‌కు తెస్తే.. కొనేవారు కరువయ్యారు. నిన్న మొన్నటి వరకు అండగా ఉన్న మార్క్‌ఫెడ్ తాజాగా పక్కకు తప్పుకొంది. దీంతో రైతులకు మరిన్ని ఇబ్బందులు తలెత్తాయి.

కర్నూలు మార్కెట్‌లో ఉల్లి గుట్టలు

ఎగుమతులు లేక నిలిచిన సరుకుపొరుగు రాష్ట్రాల్లోనూ తగ్గిన డిమాండ్

దీంతో కొనుగోళ్లు నిలిపేసిన మార్క్‌ఫెడ్

మద్దతు ధరపై బోనస్ ప్రకటించినావివిధ ఆంక్షలతో రైతులు సతమతం

కొనేవారి కోసం 934 టన్నుల నిల్వలు

వ్యాపారుల కరుణ కోసం ఎదురుచూపు

రాష్ట్రంలో ఉల్లిపంటకు కేంద్రంగా ఉన్న కర్నూలులో రైతులు పంటను విక్రయించలేక కన్నీరుపెడుతున్నారు. కర్నూలు ఉల్లి మార్కెట్‌లో వందల క్వింటాళ్ల ఉల్లి నిల్వలు పేరుకుపోయాయి. ప్రభుత్వం క్వింటాకు రూ.1,200 కనీస మద్దతు ధర ప్రకటించినా రైతులకు ఆ మేరకు న్యాయం జరగడంలేదు. ఆరు రోజుల కిందటి వరకు ఉల్లిని కొనుగోలు చేసిన ఏపీ మార్క్‌ఫెడ్.. నిల్వలు పెరిగిపోవడంతో ఇప్పుడు కొనుగోళ్లను నిలిపివేసింది. దీంతో రైతులు పూర్తిగా ప్రైవేటు వ్యాపారులపైనే ఆధారపడాల్సి వస్తోంది. వారు కొనే ధరకు, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటోంది. సదరు వ్యత్యాసాన్ని బోనస్ రూపంలో రైతులకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

పెట్టుబడికి వడ్డీలూ దక్కట్లేదు!

గతేడాది క్వింటా రూ.5 వేలకుపైగా ధర పలికిన ఉల్లి ప్రస్తుతం రూ.500 కూడా మించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు స్పందించి కనీస మద్దతు ధర రూ.1,200గా ప్రకటించారు. దీంతో ఆగస్టు 31 నుంచి ఏపీ మార్కెఫెడ్ కొనుగోళ్లు చేపట్టింది. క్వింటా రూ.1,200 చొప్పున 1,226 టన్నులు కొనుగోలు చేసింది. మరో 292 టన్నులను రైతుబజార్లు, సంక్షేమ హాస్టళ్లు, రేషన్ దుకాణాలకు సరఫరా చేశారు. ప్రస్తుతం 934 టన్నులు(9,340 క్వింటాళ్లు) పేరుకుపోయాయి. ఇప్పటికే కొనుగోలు చేసిన ఉల్లి నిల్వలను బయటకు పంపలేని పరిస్థితుల్లో మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు ఆపేసింది. మార్కెట్ యార్డు లైసెన్స్ ఉన్న వ్యాపారులూ ముందుకు రావడంలేదు. అయితే, వ్యాపారులు ఎంతకు కొన్నా.. రూ.1200 చొప్పున వ్యత్యాసం అమౌంట్‌ను బోన్‌సగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ-క్రాప్ నమోదు, బ్యాంక్ ఖాతా పుస్తకం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీ ఇస్తేనే బోనస్ అమౌంట్ ఖాతాలో జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ-క్రాప్ నమోదు కాని రైతులకు బోనస్ ఇచ్చేది లేదని తేల్చేశారు. మరోవైపు, మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన 12,260 క్వింటాళ్లకు సంబంధించిన రూ.1.47 కోట్లను రైతుల ఖాతాలలో ఇంకా జమ చేయలేదు.

దిగుబడి పెరిగి..

కర్నూలు మార్కెట్‌కు జిల్లా నుంచే కాకుండా అనంతపురం, కడప, తెలంగాణలోని జోగులాంబ గద్వాల, కర్ణాటకలోని రాయచూరు జిల్లాల నుంచి రైతులు ఉల్లిని తీసుకొస్తారు. ఖరీఫ్ సీజన్‌లో ఆగస్టు నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి. గతేడాది ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఈ ఏడాది ఒక్క కర్నూలు జిల్లాలోనే 31 వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేశారు. దీంతో మన రాష్ట్రంలోనే దిగుబడి భారీగా పెరిగింది. ఈ ఏడాది ఏపీ మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తుందని ప్రకటించడంతో రైతులు పొలాల్లో విక్రయించడం ఆపేసి మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. ఈ నెల 6న ఒక్కరోజే 16 వేల క్వింటాళ్ల ఉల్లిని తీసుకొచ్చారని మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. ఎక్కడిక్కక్కడే నిల్వలు పేరుకుపోవడంతో ఆదివారం సైతం కొనుగోళ్లు సాగించామన్నారు.

డిమాండ్ ఏదీ?

వ్యాపారులు కొనుగోలు చేసిన సరుకు కర్నూలు మార్కెట్ నుంచి బయటకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇక్కడి నుంచి కోల్‌కతా, తమిళనాడు, కేరళ, కటక్, గుజరాత్.. తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. అయితే.. అక్కడ కూడా డిమాండ్ లేకపోవడం, లారీలు దొరక్కపోవడంతో లోడింగ్‌లో జాప్యం జరుగుతోందని ఓ వ్యాపారి తెలిపారు.ప్రతి ఉల్లిపాయా కొంటాం

కర్నూలు మార్కెట్‌కు తీసుకొచ్చిన ప్రతి ఉల్లిపాయను కొనుగోలు చేస్తాం. రైతులు అధైర్య పడవద్దు. అసత్య ప్రచారాలు నమ్మొ ద్దు. ప్రభు త్వం క్వింటాకు రూ.1,200 మద్దతు ధర ప్రకటించింది. వ్యాపారులు ఎంత ధరకు కొంటారో, ఆపై వ్యాత్యాసం అమౌంట్‌ను బోనస్ రూపం లో రైతులు ఖాతాలో జమ చేస్తాం. పంట అమ్మగానే రైతులకు టోకెన్ ఇస్తారు. ఆ ప్రకారం బోనస్ డబ్బులు ఖాతాలో జమ అవుతాయి.రెండు రోజులుగా పడిగాపులు

రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశా. రూ.1.50 లక్ష లు పెట్టుబడి పెట్టా. వ్యాపారులకు క్వింటా రూ. 550 చొప్పున అమ్మేశాను. ప్రభు త్వం రూ. 1,200కు కొంటుందని చెబితే కర్నూలు మార్కెట్‌కు 50 బస్తాలు శనివారం తీసుకొచ్చా. ఇప్పుడేమో ప్రభుత్వం కొనదు.. బోనస్ ఇస్తుందని అన్నారు. రెండు రోజుల నుంచి మార్కెట్‌లోనే ఉన్నాను.

# ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలని లోకేశ్ వినతి..



అమరావతి: కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలో మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఆయన సందర్శించారు. క్షేత్రంలోని శ్రీకాల భైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహకులతో మాట్లాడి మఠం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. మఠం అంత తిరిగి పరిశీలించారు. ఈ క్షేత్రానికి 1,800 ఏళ్ల చరిత్ర ఉందని తెలిపారు. ఈ మేరకు మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ స్వామి ఆశీర్వాదం పొందినట్లు లోకేశ్ స్పష్టం చేశారు.మఠం ఆధ్వర్యంలో పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీలను నిర్వహించడం గొప్ప విషయమని మంత్రి లోకేశ్ కితాబిచ్చారు. పాఠశాలల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు ఆయనకు చెప్పుకొచ్చారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వారు వివరించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోనూ పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. తన వినతికి పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ స్వామి అంగీకారం తెలిపినట్లు లోకేశ్ వెల్లడించారు.

# రేపే ఉపరాష్ట్రపతి ఎన్నిక



న్యూఢిల్లీ, సెప్టెంబరు 7 ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరిగే ఎన్నికల్లో పార్లమెంటు ఉభయసభల సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. తమ తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచన చేయాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయించారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరిస్తుంది. రాత్రికి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే వారికి విందు ఇవ్వనున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.

# శాఖమూరి శ్రీనివాసరావు దారుణాలు అరికట్టాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ను కోరిన కోనూరు గ్రామస్తులు



పంటపొలాలను ఆక్రమించుకుంటూ రైతులను ఇబ్బందిపెడుతున్న శాఖమూరి శ్రీనివాస్ పై జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన కోనూరు గ్రామస్థులు. అచ్చంపేట మండలం కోనూరు గ్రామానికి చెందిన శాఖమూరి శ్రీనివాస్ అనే వ్యక్తి కొంత కాలంగా స్థానిక రైతుల పొలాలను ఆక్రమించుకుంటూ,డాక్యుమెంట్ లను తారుమారు చేయడమే కాకుండా బెదిరింపులకు పాల్పడుతూ పంట పొలాలను దున్నుతూ అరాచాకలాకు పాల్పడుతున్నారు. దీని పై ఆక్రమించిన రైతులు,గ్రామస్థులు జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల పై రాచకాలకు పాల్పడుతున్న శాఖమూరి శ్రీనివాస్ పై కటిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం



పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ని కలిసి శాఖమూరి శ్రీనివాస్ చేస్తున్న దారుణాలను వివరించి న్యాయం చేయాలని కోరారు. దీని పై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తగ్గిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరికొత్త వ్యూహం.. పిఠాపురంపై ఫుల్ ఫోకస్..

నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? పార్టీకి ఎవరు బలం? ఎవరు నష్టం? భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే దానిపై పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంతకీ ఆయన అమలుచేసిన ఆ కొత్త వ్యూహమేంటి?.. లాంటి వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. 2024 ఎన్నికల్లో వంద శాతం విజయం సాధించి.. దేశ చరిత్రలోనే జనసేన రికార్డ్ సృష్టించింది. ఆ పార్టీ అధినేత పవన్.. పిఠాపురం వేదికగా అసెంబ్లీకి వెళ్లి డిప్యూటీ సీఎం అయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న పవన్.. నియోజకవర్గంపై పూర్తి స్థాయి ఫోకస్ పెట్టలేని పరిస్థితి. కార్యకర్తలకు సమయం కేటాయించడానికి కూడా వీలు పడటం లేదు. వీటిని అధిగమించేందుకు సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు పవన్. దీని కోసం గ్రామ కమిటీలు వేయాలని నిర్ణయించారు. నేతతో కార్యకర్త అనే పేరుతో కమిటీలు వేయబోతున్నారు.కొత్త, పాత నేతలతో కమిటీల ఏర్పాటుకొత్త, పాత నేతలతో ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి. గ్రామాన్ని బట్టి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. ఈ కమిటీల ఎంపిక బాధ్యతను నలుగురికి పార్టీ అప్పగించింది. అందులో ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఒకరు. పిఠాపురం అభివృద్ధితో పాటు కూటమి బలోపేతం కోసమే ఈ కమిటీ అని..పేర్కొంటున్నారు నాయకులు..అధికారులు.. నాయకుల తీరు తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నట్లు జనసేన నాయకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో నాయకులు, అధికారుల ప్రవర్తనను తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నారు జనసేన అధినేత పవన్. ఈ కమిటీలను స్వయంగా పవనే మానిటరింగ్ చేస్తారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు మండలంలోని 15 గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకున్న 33 మంది సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 24 లక్షల 4వేల 239 రూపాయలను పంపిణీ చేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో ఏటుకూరి బ్రహ్మయ్య, అర్తిమల్ల రమేష్, వడ్లమూడి అప్పారావు, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, బెల్లంకొండ రాంగోపాల్రావు భాష్యం ఆంజనేయులు మద్దినేని సత్యం గల్లా బాబురావు మక్కెనసాగరు ఎస్ కే దిలీప్ సరిపూడి కృష్ణకుమారి గంగినేని లీలావతి పుష్పలత సరిపూడి గోపి పరుచూరి పూర్ణచంద్రరావు బండి అప్పారావు మరియు గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ఏఓ కృష్ణయ్య



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం లో ముస్సాపురం రైతు సేవా కేంద్రానికి 19.8 టన్నులు మరియు లగడపాడు రైతు సేవా కేంద్రానికి 19.8 టన్నులు యూరియా దిగుమతి అయి పంపిణీ కి సిద్ధంగా ఉన్నదని సంబంధిత గ్రామ పరిధిలోని రైతులు పట్టాదారు పాసుబుక్ కాపీ, ఆధార్, ఆధార్ కు అనుసంధానం అయిన మొబైల్ నంబర్ తో గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఎరువులు పొందాలని. వ్యవసాయ అధికారి డి. కృష్ణయ్య తెలిపారు

## బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పిన ఎస్సై




**నమస్తే హైదరాబాద్ :** రైల్వే స్టేషన్ ఏరియా నందు శనివారం బాలుడు అర్ధం కాని పరిస్థితిలో తిరుగుతుండగా పోలీసులు గుర్తించి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. ఎస్సై జనార్ధన్ బాలుడి ఫోటోను గ్రూపుల్లో పెట్టి ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, శ్రీను లకు అప్పజెప్పారు. పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపారు.

## 159 మందికి కోటి 18 లక్షలు మంజూరు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్** పెదకూరపాడు నియోజకవర్గానికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్పెదకూరపాడు నియోజకవర్గంలో 159 మందికి మంజూరైన కోటి 18 లక్షల డెబ్బై రెండు వేల రూపాయల చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. పేద ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేదలకు చంద్రబాబు గారు భరోసాగా నిలుస్తున్నారన్న ఎమ్మెల్యే. కష్ట సమయాల్లో ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు బాధ్యత నిర్వర్తిస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం అనారోగ్యం భారిన పడిన వారికి అండగా నిలుస్తూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమన్న ఎమ్మెల్యే.

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నామన్న ఎమ్మెల్యే. నియోజకవర్గం వ్యాప్తంగా అత్యధికంగా 159 మందికి కోటి 18 లక్షల డెబ్బై రెండు వేల రూపాయల చెక్కులు మంజూరైనట్టు తెలిపిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు.

## కాంట్రాక్టర్ల జేబుల్లోకే చేప పిల్లలు

హైదరాబాద్, సెప్టెంబరు 7 రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం కాంట్రాక్టర్లకు కాసుల పంట పండిస్తోంది. టెండర్ల దశ నుంచి మొదలు చెరువుల్లో చేప పిల్లలను వేసే వరకు అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఏటా ప్రభుత్వం రూ. వంద కోట్లకుపైగా ఖర్చు చేస్తుంటే.. అందులో సగం దోపిడీకి గురవుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఈ పథకంతో మత్స్యకారుల కంటే కాంట్రాక్టర్లకే ఎక్కువ లాభం జరుగుతోందని.. చేపపిల్లల పంపిణీకి బదులు తమకు నగదు బదిలీ చేస్తే, నాణ్యమైన చేపపిల్లలు కొనుక్కుంటామని మత్స్యకార సొసైటీలు కోరుతున్నాయి. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం ఈసారి నిబంధనలు మారుస్తుందని, నగదు బదిలీ చేస్తుందని చర్చ జరిగింది. కానీ పాత పద్ధతిలోనే చేప పిల్లల పంపిణీ కొనసాగించేలా కొందరు బడా కాం ట్రాక్టర్లు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 2016–17లో ప్రారంభమైంది. కాంట్రాక్టర్లు నాణ్యత లేని చేపపిల్లలు సరఫరా చేయడం, అదీ నిర్ణీత పరిమాణం కంటే తక్కువగా చెరువుల్లో వేయడం, అందులోనూ చనిపోయిన చేప పిల్లలు ఉండటం వంటి అక్రమాలు ఏటా జరుగుతూనే ఉన్నాయని మత్స్యకార సొసైటీలు చెబుతున్నాయి. తామే కొంత సొమ్ము పోగేసుకొని, నాణ్యమైన చేపపిల్లలు కొని, చెరువుల్లో వేసుకుంటున్నామని అంటున్నాయి.

# ఎస్సీ ఎస్టీ కేసు లో బెయిలు ఉండదు

### సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం జాతీయ మానవ హక్కుల సంఘం నేషనల్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి

**నమస్తే హైదరాబాద్ :** షెడ్యూల్డ్ కులాలు. షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధక చట్టం ఒక బలహీన వర్గానికి సంబంధించిన సామాజిక ఆర్థిక స్థితిగ తులను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిందని. ఈ చట్టం కింద దాఖలైన కేసుల్లో అరెస్టుకు ముందే నిందితులకు బెయిలు మంజూరు చేయడం నిషిద్ధమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం అని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి సంస్థ నేషనల్ చైర్మన్ ఆర్ కే .కంబగిరి స్వామి పేర్కొన్నారు. అనంతరం ఆయన కొలిమిగుండ్ల లోనీ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో మాట్లాడుతూ అత్యాచార నిరోధక చట్టం కింద నిందితుడైన ఓ వ్యక్తి బాంబే హైకోర్టు జారీ చేసిన ముందస్తు బెయిలును రద్దు చేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్. జస్టిస్ కె . వినోద్ చంద్రం. జస్టిస్ ఎన్. వి. అంజరియా లతో కూడుకున్న ధర్మాసనం ఈ వ్యాఖ్య చేసింది. దీని ద్వారా ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు న్యాయం జరగటంతో పాటు వారికి చట్ట ప్రకారం రావలసిన నష్టపరిహారం కూడా అందించేందుకు అవకాశం ఉంటుందని అదేవిధంగా నిందితులకు కూడా శిక్షలు పడేవిధంగా ఈ తీర్పు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు ముఖ్యంగా దేశవ్యాప్తంగా అనేక రకాలుగా ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు న్యాయం జరగకపోగా నిందితులు కూడా బహిరంగంగా మరల ఎస్సీ ఎస్టి లపై దాడులు చేయటం పరిపాలిటీగా మారిపోయిందని ఈ నేపథ్యంలో ఈ తీర్పు చాలా ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు



## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి



**నమస్తే హైదరాబాద్. )** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గణేష్

**ఆధ్యాత్మిక కార్యక్రమాలతో స్నేహభావాలు పెంపొందించుకోవాలి**

**గణేష్ శోభాయాత్ర కు అని పార్టీ నాయకులతో కలిసి ఎర్నేని స్వాగతం**

**వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.**

**మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు**

నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొని వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోదాడ మాజీ సర్పంచ్ వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలకు అన్ని పార్టీల నాయకులతో కలిసి స్వాగతం పలికి అనంతరం మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో స్నేహభావాలు పెంపొందుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కోదాడలో గణేష్ నవరాత్రులు విజయవంతంగా కొనసాగడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అని వేళలా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ డెలికేట్, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పారా సీతయ్య, కనగాల వెంకటరామయ్య, కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎస్కె బషీర్, నూనె సులోచన, నెమ్మది దేవమణి, కోదాడ రాజకీయ ప్రముఖులు, విద్యావంతులు, మేధావులు, అఖిలపక్ష నాయకులు, భక్తులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాను పరిశీలించిన ఎస్సై



**నమస్తే హైదరాబాద్** కుంకలమర్రు గ్రామంలో శనివారం రైతు సేవా కేంద్రం నందు రైతులకు యూరియా సరఫరాను ఎస్సై ఖాదర్ బాషా పరిశీలించారు. రైతులతో మాట్లాడి యూరియా సక్రమంగా అందుతుందా లేదా అంటూ ఆయన ఆరా తీశారు. రైతు సేవా కేంద్రాలలో యూరియా అందకపోతే వెంటనే తనకు తెలియజేయాలని ఎస్సై ఖాదర్ భాషా సూచించారు. రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.

## బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలి



**నమస్తే హైదరాబాద్** తన కార్యాలయం నందు శనివారం కలెక్టర్ వెంకట మురళి సూర్యలంక బీచ్ ఫెస్టివల్ పై ఎమ్మెల్యేలు కొండయ్య, నరేంద్ర వర్మ రాజులతో కలిసి బీచ్ రిసార్ట్ యజమానులు, బంగారు నగల వ్యాపారులు మరియు రైస్ మిల్ వ్యాపారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకట మురళి పిలుపునిచ్చారు.

## మనమిత్ర సర్వీసెస్ ను ఉపయోగించుకోవాలి



**నమస్తే హైదరాబాద్** గ్రామంలో మనమిత్ర సర్వీసెస్ ఉపయోగాలపై శనివారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాజ్యలక్ష్మి పాల్గొని మనమిత్ర సర్వీసెస్ జరుగుతున్న తీరును పరిశీలించారు. మనమిత్ర లో మొత్తం ఏడు సర్వీసులు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. కరెంట్ బిల్లుల దగ్గర నుంచి పథకాల వరకు సమాచారాన్ని తెలుసుకోవచ్చని ఎండిఓ తెలియజేశారు. ప్రజలందరూ మనమిత్ర సర్వీసెస్ లను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ 3 కేసులను సీబీఐకి ఎందుకివ్వరు

హైదరాబాద్, సెప్టెంబరు 7 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్ల ఒప్పందంలో, ఫార్ములా ఈ రేస్‌లో అవకతవకలు, ఫోన్ ట్యాపిం గ్ కేసుల్లో సీబీఐ విచారణను ఎందుకు కోరడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 'విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో అవకతవకలపై జస్టిస్ మదన్ బీ లోకూర్ కమిషన్ నివేదిక ఇచ్చింది కదా? దాన్ని ఎందుకు దాచిపెట్టారు? ఇప్పటిదాకా ఎందుకు చర్యలు తీసుకోలేదు?' అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆధారాలను సీబీఐకి ఇవ్వాలన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 'గొర్రెల స్కాంలో వందల కోట్ల అవినీతి బయటపడ్డా బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ప్రజాధనాన్ని దోచుకున్న దొంగలను ఎందుకు జైలుకు పంపడం లేదు? వాళ్ల ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు? ఫార్ములా ఈ రేస్ స్కాం పేరుతో ప్రతిసారి 'ట్విటర్ టిల్లు'ను విచారణకు పిలిచి డ్రామాలాడుతున్నారే తప్ప చర్యలేవీ? అవినీతి జరిగిందని మీరే అనేకసార్లు చెప్పారు కదా? ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ స్కాంలో విదేశీ సంస్థ పాత్ర ఉంది కదా? మరి ఈ కేసును సీబీఐ విచారణ ఎందుకు ఇవ్వడం లేదు?' అని సంజయ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును రెండేళ్ల నుంచి డైలీ సీరియల్‌లా సాగదీస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతోందని ఆయన విమర్శించారు.

# సినిమా



## మానవత్వం చాటుకున్న సోనూసూద్..

ఇటీవల కురిసిన వర్షల కారణంగా దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాలు నీటమునిగాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షాల కారణంగా నదులు, వాగులు పొంగిపొర్లడంతో చాలా ఊర్లు నీట మునిగిపోయాయి.చాలా ఇళ్లు వరదల్లో కొట్టుకుపోయాయి. అలాగే ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు కూడా.. ప్రజలకు ఎంతో ఆస్తినష్టం నెలకొంది. ఇక వరదల్లో చిక్కుకున్నవారికి, ఇళ్లు కోల్పోయిన వారిని ప్రభుత్వాలు, అధికారులు ఆదుకుంటున్నారు. పలువురు సెలబ్రెటీలు కూడా వరద బాధితులకు సాయం చేస్తున్నారు. ఇప్పటికే ఎంతో మంది వరదబాధితులను ఆదుకున్నారు. తాజాగా వరద బాధితులను ఆదుకునేందుకు.. కలియుగ కర్ణుడు సోనూసూద్ ముందుకు వచ్చాడు.నటుడు సోనూ సూద్ ఇప్పటికే ఎంతో మందికి సాయం చేశాడు. కష్టం అన్న ప్రతివారికి సోనూసూద్ సహాయం చేశాడు. తాజాగా సోనూ సూద్ పంజాబ్లో వచ్చిన వరద ప్రాంతాల్లో పర్యటించాడు. ఇటీవల కురిసిన వర్షల కారణంగా పంజాబ్లోని పలు ప్రాంతాలు నీటమునిగాయి. అలాగే అమృత్ సర్ లోని వరద ప్రాంతాల్లో పర్యటించిన సోనూసూద్.. అక్కడి బాధితులను పరామర్శించాడు. అక్కడి వారికి సాయం చేస్తానని హామీ ఇచ్చాడు.వరదల కారణంగా చాలా ఇళ్లు కొట్టుకుపోయాయి, ఎంతో మంది నిరాశ్రయులు అయ్యారు.. ఇళ్లు కోల్పోయిన వారికి తిరిగి ఇళ్లు నిర్మిస్తాను అని సోనూసూద్ హామీ ఇచ్చారు. వరదల్లో ఇళ్లు కోల్పోయినవారికి సోనూ సూద్ కొత్త ఇళ్లను నిర్మిస్తాను అని హామీ ఇవ్వడం పై సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు. సోనూసూద్ మంచి మనసును కొనియాడుతున్నారు. ప్రజలు, నెటిజన్స్ సోనూసూద్ తీసుకున్న నిర్ణయాన్ని మెచ్చుకుంటున్నారు. సోనూసూద్ లాంటి వారు ఊరుకి ఒకరు ఉండాలి అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.







## 2 నిమిషాల్లో తలనొప్పిని తరిమికొట్టే సూపర్ డ్రింక్..!

చాలా మంది తీవ్రమైన తలనొప్పితో బాధపడుతుంటారు. తలనొప్పి వచ్చినప్పుడల్లా మాత్రలు తప్పనిసరిగా వాడుతుంటారు. ముఖ్యంగా మైగ్రేన్ ఉన్నవారికి తరచుగా ఈ తలనొప్పి వేధిస్తూ ఉంటుంది. మీకు కూడా ఈ సమస్య ఉంటే ఇకపై మాత్రలు వేసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, తలనొప్పి వచ్చిన ప్రతిసారీ మాత్రలు వేసుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే ఇక్కడ మేం చెప్పబోయే ఈ స్పెషల్ డ్రింక్ తయారు చేసుకుని ప్రయత్నించండి. తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. పూర్తి వివరాల్లోకి వెళితే%ౌ

చాలా మంది తీవ్రమైన తలనొప్పితో అవస్థపడుతుంటారు. పని ఒత్తిడితో అలసిపోవడం వల్ల లేదా, ఆరోగ్యం బాగా లేకపోవడం వల్ల కూడా కొందరికి తలనొప్పి వస్తుంది. అదనంగా, మైగ్రేన్ ఉన్నవారికి తరచుగా తలనొప్పి వస్తుంది. తలనొప్పి వచ్చిన ప్రతిసారీ మాత్ర వేసుకోవడం మంచిది కాదు. మన వంటింట్లో లభించే కొన్ని రకాల ఆహార పదార్థాలతో తయారు చేసే ఒక స్పెషల్ టీ తాగటం వల్ల మీ తలనొప్పి నుండి కొన్ని నిమిషాల్లోనే ఉపశమనం లభిస్తుంది.

ఇందుకోసం తురిమిన అల్లం, చిటికెడు పసుపు, రెండు, మూడు మిరియాలు, కొంచెం కొత్తిమీర, ఒక గ్లాసు నీళ్లు%ౌ% కొంచెం నిమ్మరసం తీసుకోవాలి. ముందుగా స్టవ్ మీద ఒక గ్లాసు నీళ్లు పెట్టి, ఒక చిన్న అల్లం ముక్క, చిటికెడు పసుపు, మిరియాలు, కాస్త కొత్తిమీర వేసి బాగా మరిగించాలి. ఇప్పుడు దాన్ని వడకట్టి ఒక గ్లాసులో పోయాలి. కొంచెం నిమ్మరసం పిండాలి. తలనొప్పి వచ్చినప్పుడు ఈ రసం తాగితే ఉపశమనం లభిస్తుంది.



## అన్నం తిన్న వెంటనే నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా..?

భోజనం చేసిన వెంటనే నీరు తాగడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఈ విధంగా తాగడం వల్ల కొంతమందిలో గ్యాస్ట్రిటిస్ వంటి సమస్యలు వస్తాయని వారు అంటున్నారు. కొంతమందికి అన్నం తిన్న వెంటనే నీళ్లు తాగితే జీర్ణ సమస్యలు వస్తాయి. నీళ్లు తాగాలనుకునేవారు అన్నం తినే ముందు ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగాలని నిపుణులు చెబుతున్నారు.తిన్నవెంటనే నీళ్లు తాగడం వల్ల జీర్ణ వ్యవస్థలోని రసాలు పలుచన అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మీ ఈ అలవాట కారణంగా శరీరంలో బలహీనత, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. తిన్న వెంటనే, లేదంటే భోజనం చేస్తూ నీరు తాగడం వల్ల కడుపులో ఉండే ఆహారం, గాలి మధ్య ఉండే మిశ్రమం పలుచన అవుతుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఏర్పడుతుంది.

ఇలా ఆహారంతో పాటు నీళ్లు తీసుకోవడం వల్ల కడుపులో అపానవాయువు, నొప్పి, అసౌకర్యం వంటి సమస్యలు, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు కలిగే అవకాశం ఉందంటున్నారు. అందుకే భోజనం చేసేటప్పుడు నీరు తాగకూడదని నిపుణులు సూచిస్తున్నారు. భోజనం చేసిన తరువాత 45 నుంచి 60 నిమిషాల తర్వాతే మంచినీరు తాగాలి. అలాగే, ఆహారం తినేందుకు అరగంట ముందు నీళ్లు తాగాలని చెబుతున్నారు.



## ఆసియా కప్ 2025లో ఆ ఏడుగురు ఆటగాళ్ల క్రికెట్ భవిష్యత్తు ప్రశ్నార్థకమేనా?

ఆసియా కప్ 2025 కోసం మొత్తం 8 దేశాలు తమ జట్ల వివరాలను ప్రకటించాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో బాబర్ అజామ్, శ్రేయస్ అయ్యర్, మహమ్మద్ రిజ్వాన్ వంటి ప్రముఖ ఆటగాళ్లు ఆడటం లేదు. అన్ని దేశాలు తమ స్ట్రాంగ్ టీంను రెడీ చేయడానికి ప్రయత్నించాయి. కానీ కొందరు ఆటగాళ్లకు ఈ టోర్నమెంట్‌లో ఒక మ్యాచ్ కూడా ఆడే అవకాశం లభించకపోవచ్చు. ఈ జాబితాలో భారత్‌కు చెందిన ఇద్దరు ఆటగాళ్లు కూడా ఉన్నారు.ఈ ఏడుగురు ఆటగాళ్లకు చోటు కష్టమే

ఆసియా కప్ కోసం భారత జట్టులో ఎంపికైన రింకూ సింగ్, హర్షిత్ రాణాకు ఒక మ్యాచ్ కూడా ఆడే అవకాశం దక్కకపోవచ్చు. భారత జట్టులో ఇప్పటికే మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే ఆల్‌రౌండర్లు చాలామంది ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఉండటంతో రింకూ సింగ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దొరకడం కష్టమే. మరోవైపు, భారత పేస్ బౌలింగ్ బాధ్యతలను జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ చూసుకుంటారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే రూపంలో మరో ఇద్దరు ఫాస్ట్ బౌలింగ్ ఆప్షన్లు కూడా జట్టుకు అందుబాటులో ఉంటాయి. యూఏఈ పిచ్‌లపై ఐదుగురు పేస్ బౌలింగ్ ఆప్షన్ల అవసరం లేదు, కాబట్టి హర్షిత్ రాణా అన్ని మ్యాచ్‌లకు బయటే ఉండాల్సి రావచ్చు.



బంగ్లాదేశ్ జట్టులో ఇప్పటికే చాలామంది పేస్ బౌలింగ్ ఆప్షన్స్ ఉండటం వల్ల మహమ్మద్ సైఫుద్దీన్ కూడా బయట కూర్చోవాల్సి రావచ్చు. అదేవిధంగా పాకిస్థాన్కు హారిస్ రవూఫ్, షాహీన్ అఫ్రిది, మహ్మద్ వసీం జూనియర్ రూపంలో ముగ్గురు ప్రధాన పేస్ బౌలర్లు ఉన్నారు. వీరితో పాటు సల్మాన్ మీర్జాకు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దొరకడం కష్టమే. ఒకవేళ ఎవరైనా గాయం లేదా ఫిట్‌నెస్ సమస్యతో బయటకు వెళ్తేనే మీర్జాకు అవకాశం లభిస్తుంది.

పాకిస్థాన్కు చెందిన ఖుష్దిల్ షా టీ20 గణాంకాలు అంతగా బాగాలేవు. ఈ ఏడాది 10 టీ20 మ్యాచ్‌లలో అతను కేవలం 86 పరుగులు చేసి 3 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్ బౌలింగ్‌లో కూడా ఇప్పుడు పదును కనిపించడం లేదు. 2024 నుంచి అతను ఆఫ్ఘనిస్తాన్ తరపున 9 టీ20 మ్యాచ్‌లలో కేవలం 9 వికెట్లు మాత్రమే తీశాడు.

శ్రీలంకకు చెందిన కమిల్ మిశారా ఈ నెలలోనే టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అతను ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్. శ్రీలంకకు ఇప్పటికే పతుమ్ నిస్సాంక, కుసల్ మెండిస్ వంటి ప్రమాదకర ఓపెనింగ్ జోడీ ఉంది. అందుకే మిశారాకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం రాకపోవచ్చు.

ఆసియా కప్‌లో ఆ ఏడుగురు ప్లేయర్లు

రింకూ సింగ్ (భారత్), హర్షిత్ రాణా (భారత్), మహమ్మద్ సైఫుద్దీన్ (బంగ్లాదేశ్), సల్మాన్ మీర్జా (పాకిస్థాన్), ఖుష్దిల్ షా (పాకిస్థాన్), ముజీబ్ ఉర్ రెహ్మాన్ (ఆఫ్ఘనిస్తాన్), కమిల్ మిశారా (శ్రీలంక)




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..